జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ హేమంత్‌కుమార్

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 28 : జిల్లా లోని అన్ని కోర్టుల్లో ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డీ హేమంత్‌కుమార్ సూచించారు. పెద్దపల్లి జిల్లా కోర్టులో గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణితో కలిసి జడ్జి డాక్టర్ హేమంత్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడారు. కక్షిదారులు రాజీ కుదుర్చుకుని లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలని కోరారు. పోలీసులు, ఇన్సూరెన్స్ న్యాయవాదులు కేసుల రాజీ విషయంలో సహకారం అందిస్తారని తెలిపారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన లోక్ అదాలత్‌లో సుమారు 1400 కేసుల్లో రాజీ కుదుర్చి పరిష్కరించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, సంబంధిత అధికారులున్నారు.

సర్కారు స్కూళ్లలో మెరుగైన విద్యాబోధన

● కలెక్టర్ కోయ శ్రీహర్ష ● బడిలో పాఠాలు చెప్పిన కలెక్టర్

విద్యార్థులకు పాఠాలు చెబుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 26: సర్కారు స్కూళ్లలోని విద్యార్థులకు మెరుగైన బోధన చేస్తే వారి భవిష్యత్ ఉజ్వలంగా తయారవుతుందని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం హన్మంతునిపేట, ముత్తారంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో బోధన, ఇతర అవసరాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందుతున్న పోషకాహారం, వసతులతో పాటు పిల్లల ఎదుగుదలపై టీచర్లు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో కలెక్టర్ కొద్దిసేపు ఉపాధ్యాయుడిగా మారారు. విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఆయన వెంట హెచ్ ఎంలు దశరథం, నాగరాజు, ఉపాధ్యాయుడు సంది సంపత్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత నారాయణ మృతి తీరని లోటు

నారాయణ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కొప్పుల ఈశ్వర్, నాయకులు

ధర్మారం,సెప్టెంబర్26: బీఆర్ఎస్ నేత, బొడ్డు నారాయణ మృతి తీరని లోటు అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. నందిమేడారంలో డాక్టర్ నారాయణ విగ్రహాన్ని అతని కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. నారాయణ గత ఏడాది నవంబర్ 5న చనిపోయాడు. గ్రామంలో ప్రథమ వర్ధంతి నిర్వహించారు. నారాయణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నారాయణ కుటుంబ సభ్యులు బొడ్డు ఎల్లవ్వ, సులోచన, వైభవ్, వైష్ణవి–రామకృష్ణ, నారాయణ రామస్వామి –సుధారాణి, సత్యం–సౌజన్య, ఆర్ఎంపీలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేడు విండో సమావేశం

జూలపల్లి, సెప్టెంబర్ 26 : జూలపల్లి లోని గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఉదయం 11 గంటలకు సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య అధ్యక్షతన సమావేశం ఉంటుందని సీఈవో గీస సురేశ్ తెలిపారు. జూలపల్లి, పెద్దాపూర్, కోనరావుపేట, కుమ్మరికుంట గ్రామాల రైతులు హాజరు కావాలని కోరారు.

ఫర్టిలైజర్ సిటీ : ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీ శ్రీనివాస్

గోదావరిఖని :ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జూలపల్లి:ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం చాకలి ఐలమ్మ

పెద్దపల్లి : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్, అధికారులు

మంథని : ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

పెద్దపల్లి, సెప్టెంబర్26: వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటం మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. చాకలి ఐలమ్మ సంఘ సేవ కురాలిగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనిల్ కుమార్, బీసీ సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్26: తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిన వీరవనిత, చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి అన్నారు. చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా తిలక్‌నగర్‌లో ఐలమ్మ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఇక్కడ బీసీ , రజక సంఘాల నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ , తాడూరి శ్రీమాన్నారాయణ, కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్, రెవేల్లి స్వామి, నాయకులు బొడ్డుపల్లి రాంమూర్తి, కృష్ణ, రమేశ్, దొడ్డుపల్లి జగదీశ్, మొండయ్య, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు. బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చాతరాజు ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీజేపీ నాయకులు పల్లె సదానందం, వెల్లంపల్లి శ్రీనివాస్ రావు, మెలుగూరి రాజవీరు, అక్కేపల్లి క్రాంతికుమార్, రవి, శ్రీనివాస్, సంపత్ పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 26: పెద్దబొంకూర్‌లో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మిట్టపల్లి కనుకయ్య, తోటపల్లి వెంకటేశం, రాజేశం, పోచయ్య, సంపత్, శ్రీనివాస్, రాజేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓదెల, సెప్టెబంర్ 26: వీరవనిత చాకలి ఐలమ్మ జయంతోత్సవాలు ఓదెల, కొలనూర్‌లో నిర్వహించారు. రజక సంఘాల ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దపల్లి ఏఎంసీ డైరెక్టర్ కొల్లూరి చందు, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, రజక సంఘం నాయకులు కొల్లూరి మధునయ్య, ఎనగందుల గోపాల్, కొల్లూరి మధు, ఓదెలు, కొల్లూరి శంకరయ్య, అంతగిరి కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి, సెప్టెంబర్ 26 : జూలపల్లి, పెద్దాపూర్‌లో ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఇక్కడ నాయకులు గొట్టిముక్కుల రవీందర్‌రెడ్డి, కంకణాల జ్యోతిబసు, తీగల అశోక్‌గౌడ్, గంగిపెల్లి శ్రీనివాస్, గంగిపెల్లి విద్యాసాగర్, నగునూరి నారాయణ, గంగిపెల్లి భూమయ్య, సంకెండ్ల లక్ష్మణ్, అరికోల్ల ఓదెలు, పున్నం రాజయ్య, అరికోల్ల వెంకటయ్య, సీపెల్లి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

సుల్తానాబాద్, సెప్టెంబర్ 26 : సుల్తానాబాద్‌లో రజక సంఘం ఆద్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంచిపెట్టి సంబురాలు చేసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతాకృష్ణ, కూకట్ల నాగరాజు, రజక సంఘం నాయకులు నిట్టూరి శ్రీనివాస్, నిట్టూరి రాజేశం, అంజయ్య, మధురయ్య, ఆనంద్, కృష్ణ, శ్రీనివాస్, తోటపల్లి శ్రీనివాస్, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో..

గోదావరిఖని, సెప్టెంబర్ 26: గోదావరిఖనిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ చాకలి ఐలమ్మ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి భావితరాలకు వీరవనిత చరిత్రను తెలియజేశారని రజక సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పాలడుగుల కనకరాజు తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడు బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు నూతి తిరుపతి, రాకం వేణు, ఇరుగురాళ్ల శ్రావణ్, కిరణ్, బుర్రి వెంకన్న, కోడి రామకృష్ణ, రామరాజు, కొర్రి ఓదెలు, ఆవునూరి వెంకటేశ్, అయిల్ల నాగరాజు, బచ్చలి రాములు, ఆరె లక్ష్మి ఉన్నారు.

కోల్‌సిటీ, సెప్టెంబర్ 26: చిట్యాల ఐలమ్మ జయంతిని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. మేయర్ అనిల్ కుమార్, అధికారులు, సిబ్బంది ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, కొలిపాక సుజాత, నగునూరి సుమలత రాజు, పెద్దెల్లి తేజస్వి ప్రకాశ్, ఎండీ ముస్తఫా, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. గోదావరిఖని రజక టేలా అసోసియేషన్ అధ్యక్షుడు బండి లక్ష్మణ్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్, కొండపర్తి సంజీవ్, దేవయ్య, పైడి రాజయ్య, దావనపల్లి రాజేశం, దుర్గాప్రసాద్, ముక్కెర శ్రీనివాస్, సంపత్, తోటపల్లి శ్రీనివాస్, సమ్మయ్య, రాజేశం, రాములు, వెంకట్రాజం, బండి రాములు, మామిడి అశోక్, మహేందర్ ఉన్నారు.

మంథని, సెప్టెంబర్ 26: వివిధ పార్టీలు, సంఘాల నాయకులు పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను బీఆర్ఎస్, శ్రేణులు, రజక సంఘం నాయకులు వేర్వేరుగా జరిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ పెంద్రి రమా సురేశ్ రెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ ఇన్‌చారిజ కమిషనర్ మనోహర్, బీఆర్ఎస్ నాయకులు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, కాయితి సమ్మయ్య, ఆరెపల్లి కుమార్, గొబ్బూరి వంశీ, ఇర్ఫాన్, కనవేనా శ్రీనివాస్, రజక సంఘం నాయకులు కొల్లూరి రాజయ్య, పోతరాజు సమ్మయ్య, పైడాకుల నాగరాజు, పోతరాజు శ్రీనివాస్, కౌన్సిలర్లు వీకే.రవి, నక్క నాగేంద్ర శంకర్, కుర్ర లింగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కమాన్‌పూర్, సెప్టెంబర్ 26: కమాన్‌పూర్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాకలిఇ ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్యాల రాంచంద్రంగౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు జంగపెల్లి అజయ్, నాయకులు గుర్రం లక్ష్మీమల్లు, రంగు సత్యనారాయణ గౌడ్, అంబటి కనకయ్య, అనవేన లక్ష్మిరాజం, నీలం శ్రీనివాస్, జంగపెల్లి పెద్ద శ్రీనివాస్, జంగపెల్లి చిన్న శ్రీనివాస్, చిప్పకుర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

రామగుండం కమిషనరేట్‌లో..

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 26: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు గురువారం రామగుండం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ప్రతీక అని కొనియాడారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సురేంద్ర, ఇన్‌స్పెక్టర్లు రవీందర్, అంజయ్‌బాబు, ఆర్ఐ దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, వామనమూర్తి, సంపత్, సీపీవో సిబ్బంది ఉన్నారు.

వీరవనిత చాకలి ఐలమ్మ: కొప్పుల

ధర్మారం,సెప్టెంబర్26: తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ జయంతి వేడుకలకు హాజరయ్యారు. పాత బస్టాండ్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి ఈశ్వర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు రాము, నాయకులు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, ఆవుల లత, పాక వెంకటేశం, ఆవుల శ్రీనివాస్, కూరపాటి శ్రీనివాస్, దేవి నళినీకాంత్, ఐత వెంకట స్వామి, ఆవుల ఎల్లయ్య, బానోతు శ్రీనివాస్ నాయక్, ఎల్లాల చొక్కారెడ్డి, సత్తనవేని సదయ్య, కాల్వ నర్సింగం పాల్గొన్నారు.

రామగిరి,సెప్టెంబర్ 26: సెంటినరీకాలనీలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. నాయకులు నాగెల్లి సాంబయ్య, ధర్మల రాజయ్య, రంజిత్, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 26: చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకోని పాలకుర్తి, రామగుండం మండలం, ఎఫ్‌సీఐ, జీపీ గేట్ మడలేశ్వర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు జీపీ గేట్ ఎఫ్‌సీఐలో గురువారం శంకుస్థాపనకు చేశారు. అనంతరం రజక సంఘం నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. రాష్ట్ర రజక సంఘం నాయకులు పాలడుగుల కనుకయ్య, శ్రీరామ్‌నగర్ మడలేశ్వర రజక సంఘం నాయకులు పగునూరి కనకయ్య, పున్నం కుమార్, బొడ్డుపల్లి నారాయణ, రాపాల మల్లయ్య, ముక్కెర భూమయ్య, సీపెల్లి కొమురయ్య, నేరెళ్ల ఆశ, పోట్లచెర్ల మల్లక్క, దురిశెట్టి శ్రీనివాస్, చిట్టబోయిన రాజ్‌కుమార్, ఆడపు రాజేశం, బోర్ల శ్రీనివాస్, ప్రభంజన్‌రెడ్డి ఉన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

జూలపల్లి, సెప్టెంబర్ 26 : జూలపల్లికి చెందిన అమరగాని చంద్రయ్యగౌడ్ (53) బుధవారం సాయంత్రం తీవ్రంగా గాయపడ్డాడు. చంద్రయ్య కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కి అదుపు తప్పి కింద పడిపోయాడు. వీపు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడున్న గీత కార్మికులు గమనించి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు.

ఇసుక లారీ బోల్తా

మంథని, సెప్టెంబర్ 26: ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీ గంగాపురి సమీపంలో బోల్తా పడింది. ఈ ఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. అడవిసోమన్‌పల్లి నుంచి ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీ గంగాపురి సమీపంలోని రైస్ మిల్లు వద్ద అదుపు తప్పి చెట్టుకు ఢీ కొని బోల్తా పడింది. డ్రైవర్ మద్యం మత్తులో ఉండడంతో లారీ అదుపు తప్పిందని స్థానికులు వెల్లడించారు. లారీ క్యాబిన్‌లో ఇరుక్కు పోయిన డ్రైవర్‌ను స్థానికులు బయటికి తీశారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి వివరాలు సేకరించారు.

బైక్ అదుపు తప్పి యువకుడికి గాయాలు

ముత్తారం, సెప్టెంబర్ 26: ముత్తారం పోలీస్ స్టేషన్ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపడడంతో రాజు అనే యువకునికి తీవ్ర గాయాలు అయ్యాయి. కమాన్‌పూర్ మండలానికి చెందిన చెందిన రాజు ముత్తారం విద్యుత్ సబ్ స్టేషన్‌లో రోజువారి కూలీ పని చేసేందుకు గురువారం వచ్చాడు. పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో ముత్తారం ఠాణా వద్ద వాహనం అదుపు తప్పి కింద పడిపోయాడు. దీంతో రాజుకు తీవ్ర గాయాలు కాగా అక్కడే ఉన్న హరిపురం మాజీ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు అతన్ని హుటాహుటిన ఆటోలో ముత్తారం పీహెచ్‌సీకి తరలించాడు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గోదావరిఖనికి తీసుకెళ్లారు.

జయప్రదం చేయండి

గోదావరిఖని, సెప్టెంబర్ 26: మాలల ఐక్యత కోసం ఈ నెల 29న ఎన్టీపీసీలోని లక్ష్మీనర్సింహ గార్డెన్‌లో తలపెట్టిన మాల కుల బంధువులు, ఉద్యోగుల ఆత్మగౌరవ సదస్సును జయప్రదం చేయాలని కులబంధు టీమ్ పెద్దపల్లి అధ్యక్షుడు బీ డానియల్ కోరారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన మాట్లాడారు. ఇక్కడ పెద్దపల్లి టీమ్ నాయకులు కే వెంకటస్వామి, కే సంజీవరావు, ఈ నాగరాజు, డీ లక్ష్మీనర్సయ్య, కే శ్రీహరి, ఈ భీమ్‌సేన్, శంకర్ ఉన్నారు.

విజయవంతం చేయండి

ముత్తారం, సెప్టెంబర్ 26: ఈ నెల 29న గోదావరిఖనిలో నిర్వహించనున్న మాల ఉద్యోగ కుటుంబ ఆత్మీయుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ టీమ్ అధ్యక్షుడు డానియల్, ఈఎఫ్ఎల్ యూనివర్సిటీ విద్యార్థి పండుగ భాను తేజ కోరారు. అడవి శ్రీరాంపూర్‌లో ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ విడుదల చేశారు. ఇక్కడ తాండ్ర మల్లేశ్, దుబాసి సాంబయ్య, తాండ్ర మధూకర్, బోగం శ్రీనివాస్, మాదాసి రమేశ్, సది, మాదాసి రాయమల్లు, తాండ్ర ఓదెలు, బందెల కుమార్, భోగం నితిన్, రాజశేఖ ర్, బన్నీ పాల్గొన్నారు.

పెద్దపల్లి: పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూల్చిన ప్రహరీ

గోడ కట్టరు.. గేటు పెట్టరు..!

పెద్దపల్లి, సెప్టెంబర్26: గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పలు రాజకీయ పార్టీలు బహిరంగా సభలు నిర్వహించాయి. అయితే ముఖ్య నాయకులు నేరుగా సభా వేదికకు చేరుకునేందుకు కళాశాల ప్రహరీ తొలగించారు. ఈ గ్రౌండ్ ఆవరణలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ (బాలికలు, బాలుర) కళాశాలలు ఉన్నాయి. కానీ ఇంత వరకు తొలగించిన ప్రహరీ మళ్లీ కట్టలేదు. దీంతో పశువులు, పందులు, కుక్కలు మైదానంలో సంచరిస్తున్నాయి. ప్రహరీ కట్టడం వీలుకాకుంటే కనీసం గేటు అయిన పెట్టాలని విద్యార్థులు, పట్టణ ప్రజలు, వాకర్స్ కోరుతున్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

జూలపల్లి, సెప్టెంబర్ 26: ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ఎప్పటికప్పుడూ పంటల సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపపట్టాలని ఏవో ప్రత్యూష సూచించారు. కుమ్మరికుంటలోని వరి పొలాలను గురువారం పరిశీలించారు. ఇక్కడ మాజీ సర్పం చ్ మేచినేని సంతోష్ రావు, ఏఈవో శ్రీవాణి, రైతులు సాగంటి శాంతి, మేచినేని ఆనందరావు, ఓరుగంటి రవీందర్‌రావు, సంది సదానందం, కొత్త వెంకటేశ్, మేకల అజయ్ పాల్గొన్నారు.

వరిపంటల పరిశీలన

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్26: మొట్లపల్లి, కిష్టంపేటలోలోని వరి పంటలను ఏవో నాగార్జున గురువారం పరిశీలించారు. తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

సీసీఎంబీ సందర్శన

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 26 : పెద్దపల్లి గాయత్రి జూనియర్, డిగ్రీ కళాశాలకు చెందిన లైఫ్ సైన్స్ విద్యార్థులు హైదరాబాద్‌లోని సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యూలర్ మాలిక్యులర్ అండ్ బయోలజీ)ని గురువారం సందర్శించారు. డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్, సిక్యూన్సింగ్, జినోమిక్స్, మ్యుటేషన్, స్పెక్ట్రాస్కోపీపై నిపుణులు అవగాహన కల్పించారు.. సందర్శనలతో విద్యార్థుల్లో నైపుణ్యత, సృజనాత్మకత పెరుగుతుందని విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పేర్కొన్నారు.

ముగిసిన క్రీడోత్సవాలు

సుల్తానాబాద్, సెప్టెంబర్ 26 : జోనల్ స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలు గురువారం ముగిశాయి. మూడు రోజులు వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జోన్ కార్యదర్శి దాసరి రమేశ్ తెలిపారు. ముగింపు సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, ఎంఈవో రాజయ్య పిఈటీలు ప్రణయ్, గెల్లు మధుకర్, అలేటి సంపత్, ఇక్బాల్, శివ, సత్యం, అజ్జు పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరికి చూపు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్26: కాల్వశ్రీరాంపూర్‌కు చెందిన గోలి చిన్న చంద్రయ్య మృతి చెందాడు. కండ్లను సదాశయ ఫౌండేషన్ ద్వారా హైదరాబాద్ ఐ బ్యాంక్‌కు అప్పగించి ఆదర్శంగా నిలిచారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి భీష్మాచారి చంద్రయ్య కుటుంబ సభ్యులు అవగాహన కల్పించగా స్పందిం చి నేత్రదానానికి అంగీకరించారు. మృతుని కుటుం బ సభ్యులను ఫౌండేషన్ సభ్యులు అభినందించారు

స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ నోటీస్

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 26: స్థానిక యువతకు ఆర్ఎఫ్‌సీఎల్‌లో 80శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్ నాయకులు గురువారం ఆర్ఎఫ్‌సీఎల్ సీజీఎంకు డిమాండ్ నోటీస్ అందజేశారు. ఆర్ఎఫ్‌సీఎల్‌లో స్థానికేతరులను తొలగించి స్థానిక యువతకు అక్టోబర్ 1లోగా ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మరుసటి రోజు నుంచి ఆర్ఎఫ్‌సీఎల్‌లో శాంతియుతంగా దశల వారీగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఇక్కడ మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేశ్, కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు ఉన్నారు.

క్రీడాకారులకు అభినందన

పతకాలు సాధించిన క్రీడాకారులతో కలెక్టర్

పెద్దపల్లి, సెప్టెంబర్26: మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో రాణించిన క్రీడాకారులను కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం తన చాంబర్‌లో అభినందించారు. జాతీయస్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ నుంచి 24 మంది బాలికలు పాల్గొని 20 బంగారు పతకాలు, 4 వెండి పతకాలు సాధించారు. ఇక్కడ మంకీ ఫీస్ట్ కుంగ్ ఫూ మాస్టర్ జీ సతీశ్ ఉన్నారు.

శిక్షణ తరగతులు ప్రారంభం

సుల్తానాబాద్‌రూరల్, సెప్టెంబర్ 26: భూపతిపూర్‌లోని కేజీబీవీలో మహిళా శిశు వికాస కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ఎమ్మెల్యే విజయరమణరావు గురువారం ప్రారంభించారు. అంతకు ముందు శిక్షణ పూర్తి చేసుకున్న తీసుకున్న విద్యార్థినులకు సర్టిఫి కెట్స్, టైలరింగ్, బ్యూటీషన్‌కు సంబంధించిన సామగ్రి అంద జేశారు. అనంతరం పోరాట చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమా ల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉమెన్స్ కో– ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ శోభారాణి, స్టేట్ మేనేజర్ విజయశ్రీ, డిస్ట్రిక్ట్ మేనేజర్ జయశ్రీ, జీసీడీవో కవిత, ఎస్‌వో స్వప్న ఉన్నారు.

డీటీఎఫ్ సభ్యత్వ నమోదు

జ్యోతినగర్, సెప్టెంబర్ 26: ఎన్టీపీసీ పట్టణంలోని యూపీఎస్ దుర్గయ్యపల్లి ప్రభుత్వ పాఠశాల, ఎంపీపీఎస్ పీకే రామయ్యకాలనీలో గురువారం డీటీఎఫ్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఏకోపాధ్యాయ పాఠశాలల ద్వారా విద్యాబోధన కుంటుపడుతోందని, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బోయిన కిరణ్‌కుమార్ కోరారు. ఇక్కడ డీటీఎఫ్ స్టేట్ కౌన్సిల్ సుదర్శన్‌రెడ్డి, మండల నాయకులు ప్రతాపచారి, రఫూఫ్, శ్రీనివాస్, రవిప్రసాద్, ఉమామహేశ్వర్, రామచంద్రం ఉన్నారు.

చెత్త రీ సైక్లింగ్‌పై అవగ